AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

ఓం శ్రీ సాయిరాం
శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షుల  సర్క్యులర్ 30 ,
తేదీ 01.04.2020

విషయము:  ప్రతి జిల్లాలో అవసరమైన చోట శ్రీ సత్యసాయి సామాజిక వంట గదులను (Sri Sathya Sai Community Kitchens) ఏర్పాటు చేయుట.

ఆత్మీయులయిన సాయి సోదర సోదరీ మణులకు,
సాయిరాం.

దేశంలో లాక్ డౌన్ నేపథ్యంలో ఆకలి గొన్న  అర్హులైన వారికి ఆహారం అందని విషమ పరిస్థితి నెలకొన్న తరుణంలో , రాష్ట్ర అధ్యక్షులు అట్టి అవసరం ఉన్నదని భావించిన చోట మాత్రమే, శ్రీ సత్యసాయి సామాజిక వంట గదులను ( Sri Sathya Sai Community Kitchens)  జిల్లాలలో ఏర్పాటు చేయుటకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వబడుచున్నది.
అవసరమున్న చోట మన సంస్థ ద్వారా సామాజిక వంట కేంద్రములు ఏర్పాటు చేసి, అర్హులైన వారికి అంద చేయుట ఈ సేవ లక్ష్యం. వీలున్న చోట  వీలును బట్టి ఇంతకు పూర్వము ఇస్తున్న అమృత కలశం ద్వారా కూడా ఇవ్వవచ్చు.
 ఈ సేవ చేయు క్రమములో రాష్ట్ర అధ్యక్షులు ఈ క్రింద ఇవ్వబడిన ఆదేశాలను తూ. చ. తప్పకుండా పాటించ వలెను. ఇంతకు పూర్వము ఇవ్వబడిన ప్రతి ఆదేశము అమలులో ఉంటుంది. ఆదేశాలను పాటించడం చాలా ముఖ్యమని, దీనికి విరుద్ధంగా ప్రవర్తించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని హెచ్చరిస్తున్నాను.
రాష్ట్ర అధ్యక్షులతో కలిసి, రాష్ట్ర ట్రస్ట్ కన్వీనర్లు ఈ సేవకు కావల్సిన వనరులు సమకూర్చాలి.

శ్రీ సత్యసాయి సామాజిక వంట కేంద్రముల నిర్వహణలో విధిగా పాటించ వలసిన మార్గదర్శక సూత్రాలు :

ప్రారంభ దశ :

1) మీ స్థానిక పరిపాలన విభాగము ( local administration) మరియు పోలీస్ అధికారులతో కలిసి ఎంత ఆహారము అవసరమున్నది, దగ్గరలో ప్రభుత్వం వారు లబ్ధి దారులకు ఆహారం అందించు కేంద్రము ఎక్కడ కలదు మొదలగు విషయములు తెలుసుకోవలెను. మన సంస్థ తరఫున కేవలం ఆహారం తయారు చేయడం వరకు పరిమితమవుతాము (only food preparation, no distribution) . నేరుగా లబ్ధి దారులకు ఆహారాన్ని అందించము. స్థానిక ప్రభుత్వ అధికారులతో కలిసి మనము తయారు చేసిన ఆహారమును వారి కేంద్రములో అంద చేస్తాము.

2) టాయిలెట్ మరియు స్నానము చేయు సౌకర్యము ఉన్న ప్రదేశమును ఆహారము తయారు చేయు కేంద్రముగా ఎంపిక చేయండి.

3) 8 మంది కంటే ఎక్కువ సేవాదళ్ ఈ సేవలో పాల్గొనరాదు. ఇంకా తక్కువ ఉంటే మంచిది.

4) ఈ సేవలు 35 నుండి 50 సంవత్సరముల పురుషులు మాత్రమే చేస్తారు.

5) సేవ చేయుటకు ముందుకు వచ్చు సేవాదళ్ ఆరోగ్య పరిస్థితులు, ఫ్లూ లాంటి లక్షణములు ఏవైనా ఉన్నాయా, గత 14 రోజులలో విదేశాల నుండి వచ్చిన వారితో కలిసినారా మొదలగు విషయములు కనుక్కోవాలి.

6) ఈ సేవలో పాల్గొను సేవాదళ్ సభ్యులకు, వాహనమునకు, డ్రైవర్ కు పోలీస్ వారి ద్వారా అనుమతి పాస్ లను తీసుకోవాలి.

మొదటి అడుగు(First Step):

1) వంట కేంద్రమును ఎంచుకున్న అనంతరం, ఆ ప్రదేశమును disinfectant తో శుభ్రం చేయవలెను.

2)ప్రతి సేవాదళ్ కు వ్యక్తిగతంగా సబ్బు, తువాల్, టోపీ, చేతి గ్లోవ్స్, ఫేస్ మాస్క్ సమకూర్చవలెను. మొత్తం సేవ పూర్తి అయిన తర్వాత మార్చు కొనుటకు మరొక డ్రెస్ కూడా ఉంచుకోవాలి.

3) కావల్సిన వంట సామాగ్రి , ఇతర సామాగ్రి సమకూర్చుకొని సబ్బుతో శుభ్రంగా కడిగి, సూర్య రష్మి లో ఎండిన తరువాత మాత్రమే ఉపయోగించ వలెను.

4) వంటకు కావల్సిన కూరగాయలు లాంటి వాటిని వేడి నీటితో కడగాలి.

5) ప్యాకింగ్ మెటీరియల్ సమకూర్చు కోవలెను.

6) వంట కేంద్రము నుండి ప్రభుత్వము లబ్ది దారులకు ఆహారము పంపిణీ చేయు కేంద్రము వరకు ట్రాన్స్ పోర్ట్ వాహనము సిద్ధం చేసుకొన వలెను.

రెండవ అడుగు(Second step) :

1) ప్రతి సేవాదళ్ సభ్యులు శుభ్రంగా స్నానం చేసి (తల స్నానం), ఉతికిన బట్టలు కట్టుకుని, తల టోపీ, చేతి గ్లోవ్స్ మరియు ఫేస్ మాస్క్ ధరించాలి.
2) మూడు సార్లు ఓంకారం, సాయి గాయత్రి మంత్రాన్ని జపించి వంట కార్యక్రమం ప్రారంభించి, పూర్తి అయిన పిమ్మట మరల ప్రార్థనతో స్వామికి ఆహారాన్ని నివేదించవలెను.
3) వంట సేవలో పాల్గొను సేవాదళ్ సభ్యుల మధ్య ఆరు అడుగుల దూరం ఉండేలా వంట ప్రక్రియను విభజించ వలెను.

4) వంట చేయునపుడు, ప్యాక్ చేయునపుడు, వాహనంలో ఎక్కించునపుడు సేవాదళ్ మాస్క్, తల టోపీ, గ్లోవ్స్ విధిగా ధరించాలి.
5) సులభంగా వితరణ చేయుటకు వీలుగా, ఒక్కొక వ్యక్తికి నేరుగా ప్యాకెట్ అందించ గలుగు విధంగా ప్యాక్ చేయవలెను.
6) ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్యాకెట్ లాగా చేసి, వాటిని బాస్కెట్ లలో/ కార్టన్ లలో ఉంచి వాహనములో లోడ్ చేయవలెను
7) మూడు సార్లు సాయి గాయత్రి మంత్రాన్ని పఠించి వాహనాన్ని పంపవలెను.

మూడవ అడుగు (Third step):
1) ఎంపిక చేసిన ఇద్దరు సేవాదళ్ సభ్యులను ( two matured sevadal) వాహనముతో పంప వలెను.
2) ప్రభుత్వ పంపిణీ స్థలము వద్ద ఈ కార్టన్ బాక్స్ లను అధికారులకు అందించి తిరిగి రావలెను.
3) ఎట్టి పరిస్థితుల్లోనూ మన సేవాదళ్ సభ్యులు ఆహారం పంపిణీ చేయు సేవలో పాల్గొనరాదు.

నాల్గవ అడుగు(Fourth step):
1) ఇరువురు సేవాదళ్ తిరిగి వంట కేంద్రమునకు రాగానే , సేవాదళ్ సభ్యులందరూ గ్లోవ్స్, టోపీ, మాస్క్ లను విడిచి ఒక కవర్ లో ఉంచి క్రమము తప్పకుండా తీసుకు వెళ్ళు చెత్త బుట్టలో వేయవలెను. వంట సామాగ్రిని వేడి నీటితో, సబ్బుతో శుభ్రంగా కడగాలి. ఆ ప్రదేశమును disinfectant తో కడగ వలెను.
2) అప్పుడు సేవాదళ్ సభ్యులు అక్కడే స్నానం చేసి (తల స్నానం ) కొత్త బట్టలు అనగా తెచ్చుకొన్న రెండవ జత వేసుకోవాలి.
3) వంట కేంద్రము వద్దనే సబ్బుతో శుభ్రంగా స్నానము చేసి, శుభ్రమైన దుస్తులు ధరించి ఇంటికి వెళ్ళడం ద్వారా మీ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించినట్లు అవుతుంది.
4) విడిచిన బట్టలను ఇల్లు చేరగానే సబ్బుతో ఉతికించి, ఎండలో ఆరబెట్టాలి. మరుసటి రోజు ఉపయోగించు కోవచ్చు.

చివరిగా ముఖ్య ఆదేశము:

1) ఈ సేవ దేశంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభ పరిస్థితులలో, లాక్ డౌన్ నేపథ్యంలో చేపట్టడం జరిగింది. ఈ పరిస్థితి అనంతరం ఈ సేవను పునః సమీక్షిస్తాము.

2) ఇప్పటి వరకు తెలియ పరిచిన ప్రతి ఆదేశము మీ రక్షణకు, మీరు సేవ అందించు వారి రక్షణకు , ముఖ్యముగా మీ కుటుంబ సభ్యుల రక్షణకు చెప్పబడినవి. ప్రతి ఆదేశము తప్పక పాటించ వలసినదే.

3) ఈ వంట మరియు ప్యాకింగ్ సేవలో పాల్గొను సేవాదళ్ సభ్యులు వారి కుటుంబ సభ్యుల అనుమతితో మాత్రమే ఈ సేవలో పాల్గొనవలెను.

సదా సాయి సేవలో,
నిమీష్ పాండ్య,

అఖిల భారత అధ్యక్షులు.